

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 23 జూలై 2026 పేజీలు : 04


# మోడీ వినాశకాలం మొదలైంది..

❖ లీకుల సర్కార్‌ను కూల్చేవరకు వదిలేది లేదు!

❖ ఢిల్లీ వీధుల్లో విద్యార్థుల రక్తం ఏరులై పారుతోంది..

❖ ఇది ప్రభుత్వమా? రాక్షస రాజ్యమా?

❖ CWC సభ్యులు ఎన్. రఘువీరారెడ్డి ధ్వజం



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వస్తున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

**మడకశిర టౌన్, జూలై 22 ప్రభాతవార్త**

"కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో దారుణంగా చెలగాట మాడుతోందని దేశంలో విద్యా వ్యవస్థను బూడిద చేస్తూ, నిరుద్యోగులను ఆత్మహత్యల వైపు నెట్టివేస్తున్న ఈ నిరంకుశ పాలనకు నూకలు చెల్లాయి" అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సి డబ్ల్యూ సి సభ్యులు, మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి నిప్పులు చెరిగారు. బుధవారం మడకశిర పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ... మోడీ అధికారంలోకి వచ్చిన గత 12 ఏళ్ల పాలనలో నీట్ (వినినిగి)తో సహా ఏకంగా 152 సార్లు పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని రఘువీరారెడ్డి దుయ్యబట్టారు. రేయింబవళ్లు కష్టపడి చదివే కోట్ల మంది విద్యార్థుల కష్టాన్ని లీకేజీ మాఫియాకు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. పేపర్ల లీకేజీల వల్ల భవిష్యత్తు అంధకారమై దేశవ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులు ఆవేదనతో ప్రాణాలు తీసుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కనీసం చలనం లేక పోవడం దారుణమన్నారు. 21 కోట్లకు చేరిన నిరుద్యోగం.. 94 వేల బడులు మూత బడిందన్నారు. మోడీ ప్రభుత్వం చెప్పిన అబద్ధాలు, నెరవేర్చని హామీలపై రఘువీరారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం ... మిగతా 3లో...



# ముంచుకొస్తున్న జలగండం

## మేఘాలు ముసురుకుంటున్నా జాడలేని చినుకు

❖ తీవ్ర ప్రభావం చూపుతున్న ఎల్నినో ❖ నీళ్ల ట్యాంకర్లను ఆశ్రయించాల్సిందేనా

❖ రానున్న రోజుల్లో సమస్యలు తప్పవా ❖ తీవ్రం కానున్న తాగునీటి సమస్య

❖ అడుగంటుతున్న భూగర్భజలాలు ❖ మేల్కొనకపోతే జల గండం తప్పదు..!

**రొళ్ల జూలై 22ప్రభాత వార్త:**

ఆకాశమంతా మేఘాలు ముసురుకుంటున్నా ఎల్‌నినో రక్కసి ప్రభావంతో ఒక్క చినుకూ రాలడం లేదు. పొడి గాలుల ధాటికి భూమిలోని తేమ ఆవిరైపోతుండటంతో మడకశిర నియోజకవర్గంలోనీ రొళ్ల, ఆగలి, గుడిబండ అమరాపురం పై క్రమంగా కరువు నీడలు కమ్ముకొస్తున్నాయి. ఖరీఫ్ సాగుపై దీని ప్రభావం తీవ్రంగా ఉండనుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో పాటు రానున్న రోజుల్లో అప్రమత్తం కాకుంటే తాగునీటికి సైతం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.

వర్షాలు కురవకపోవడంతో ప్రత్యామ్నాయ నీటి వనరుల లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. మరోవైపు భూగర్భ జలాలు కూడా అడుగంటటంతో రానున్న రోజులు ఎలా ఉండబోతుందో అన్న భయం రైతుల్లో వెంటాడుతోంది. ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదైన రోజుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఫలితంగా భూమి వేడెక్కి భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం ఇబ్బందులకు కారణమవుతోంది. దీంతో భూగర్భ జలమట్టం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో తాగునీటి సమస్యతో అన్నదాతలు పశువులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో భూగర్భ జలమట్టం రోజురోజుకు పడిపోతోంది.

### ప్రమాద ఘంటికలు తప్పవా..

శ్రీసత్య సాయి జిల్లాలో ప్రధానంగా మడకశిర నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో భూగర్భ జలాలు ఎక్కువగా అడుగంటుతున్నాయి. ఇవి ప్రధానంగా ఎగువ ప్రాంతాల్లో ఉన్న మండలాలు కావడం, మెట్ట ప్రాంత వ్యవసాయానికి బోరు బావులపై ఆధారపడటం దీనికి ముఖ్య కారణం. కేంద్ర ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర భూగర్భ జల వనరుల సంస్థ నివేదికల ప్రకారం కింది అంశాలు స్పష్టమవుతున్నాయి. మెట్ట ప్రాంతాల పరిస్థితి పైన పేర్కొన్న మండలాల్లో వర్షాధారిత, ఉద్యానవన పంటల సాగు పెరగడంతో నీటి మట్టాలు రోజురోజుకూ పడిపోతున్నాయి.

### ట్యాంకర్లను ఆశ్రయించక తప్పదా..

గ్రామాల్లోనే కాదు... పట్టణాల్లోని శివారు కాలనీలో వేసవి కాలం, వర్షాకాలం అనే తేడాలేకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరాదిక్కయ్యేలా కనిపిస్తుంది. సరఫరా ఏర్పాటు చేసి, శాశ్వత ప్రాతిపదికన నీటి కష్టాలు తొలగించాలన్న ఆలోచన అధికారులు చేయడం లేదు. కొన్ని కాలువ పనులు కొనసాగుతున్న పనులు నత్తనడక నడుస్తుండటంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రస్తుతం నియోజకవర్గంలో భూగర్భ జలాలు ఆందోళనకర స్థాయిలో అడుగంటిపోయాయి. ఎల్నినో ప్రభావంతో ఆందోళనకర పరిస్థితులే కనిపిస్తున్నాయి.

# నెరవేరిన పరిటాల రవీంద్రుని కల

- అట్టహాసంగా నసనకోట ఎంజెపి గురుకుల బాలికల కళాశాల ప్రారంభం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్న ఎమ్మెల్యే సునీత



ఎంజెపి పాఠశాలను ప్రారంభిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, జులై 22 ప్రభాతవార్త**

రామగిరి ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం, మాజీ మంత్రి పరిటాల రవీంద్రుని కల అయిన నసనకోట ఎంజెపి గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రారంభమైంది. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఈ కళాశాలను ప్రారంభించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎంజేపీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో సరస్వతి అమ్మవారు, విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బందితో మాట్లాడుతూ.. పిల్లలతో ఆత్మీయంగా ఫోటోలు తీయించుకున్నారు. పాఠశాలలోని హైస్కూల్, జూనియర్ కళాశాలకు చెందిన 680 మంది విద్యార్థినులకు స్పోర్ట్స్ మెటీరియల్, యూనిఫాం, ట్రాక్స్ షూస్‌తో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. స్థానికులు పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలకు కూడా జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. ఆత్మకూరు మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాలను నిర్మించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు దీనిపై మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ వెనుకబడిన రామగిరి ప్రాంతంలో చాలామంది పిల్లలకు సరైన విద్యా సౌకర్యాలు లేక నిరక్షరాస్యులుగా ఉన్న పరిస్థితిని ఆ రోజుల్లో పరిటాల రవి గమనించారన్నారు. అందుకే ఈ ప్రాంతంలో గురుకుల పాఠశాలలను తీసుకురావాలని ఆయన తపించారన్నారు. పేరూరులో బాలుర గురుకుల పాఠశాల ఏర్పాటు చేయించారన్నారు. ఆ తర్వాత నసనకోట ప్రాంతంలో బాలికల కోసం గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారన్నారు. అయితే అనుకోకుండా పరిటాల రవి మరణం తర్వాత అది మరుగున పడిందన్నారు. పరిటాల రవి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో మరోసారి ఆ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఇక్కడ ఎంజెపి గురుకుల పాఠశాల మంజూరు చేయించారన్నారు. ఇక్కడ పది ఎకరాల స్థలాన్ని కూడా కొనుగోలు చేశామని అన్నారు. ఈరోజు ఇది రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఇదే పాఠశాలలో 10వ తరగతి తర్వాత చాలామంది విద్యార్థులు చదువు మానేస్తున్నారన్న విషయాన్ని గమనించామన్నారు. ఇక్కడే బాలికల జూనియర్ కళాశాల ఉంటే ఇంటర్మీడియట్ వరకు చదువుకునే అవకాశం ఉంటుందని.. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. గత ఆగస్టు 15లోగానే ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాల్సి ఉండేదని.. అయితే కొన్ని కారణాలవల్ల అది జాప్యం జరిగిందన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కృషి వలన జూనియర్ కళాశాల



విద్యార్థులతో మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత

మంజూరైందన్నారు. వారికి ఎప్పటికీ ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు. దీంతో పాటు మరికొన్ని కళాశాలలు పాఠశాలలు నిర్మించాల్సి ఉందని మంత్రి సవితకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు మంత్రి సవిత మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత అంటే ధైర్యం, పోరాటం, మంచితనం, రాజకీయం అని కొనియాడారు. ఎమ్మెల్యే సునీత కృషి వలనే ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు అయిందని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం రామగిరిలో బాలికల గురుకుల కళాశాల ఏర్పాటు చేశామన్నారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి రంగుల రెడ్డి గా మారి విద్యాశాఖను బీసీ సంక్షేమ శాఖను అస్తవ్యస్తం చేశారని విమర్శలు చేశారు. చివరికి పిల్లల డైట్ చార్జీలు కూడా పెండింగ్ లో పెట్టి పోయారన్నారు. ఎక్కడికక్కడ పాఠశాల, వసతి గృహాల భవనాలు పెండింగ్ లో పెట్టి పోయారన్నారు. కూటమి వచ్చాక రాయలసీమలో ఐదు, ఉత్తరాంధ్రలో ఐదు గురుకుల కళాశాలలు మంజూరు చేశామని.. త్వరలో పులివెందులలో కూడా గురుకుల పాఠశాల ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. ఓవైపు బీసీ సంక్షేమ శాఖ తరపున పెండింగ్లో ఉన్న భవనాలన్నీ పూర్తి చేస్తున్నామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవ వల్ల ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతోందన్నారు. రాష్ట్రంలో 67 లక్షల మందికి 10వేల 120 కోట్ల రూపాయలు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇంత మంచి చేస్తున్నప్పుడు వారు క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం వెంకటాపురంలో పరిటాల రవీంద్ర ఘాట్ ను సందర్శించి నివాళులు అర్పించడం జరిగింది.

# తాడిపత్రి ఎమ్మెల్యే కొడుకా..తండ్రా..?

❖ నియోజకవర్గంపై ప్రభాకర్‌రెడ్డి పెత్తనమేంటన్న పెద్దారెడ్డి

❖ జేసీ బెదిరింపులకు భయపడొద్దంటూ కార్యకర్తలకు భరోసా

❖ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా పోటీచేసేదేనన్న పెద్దారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



సమావేశానికి హాజరైన వైకాపా నాయకులు, కార్యకర్తలు

**యాడికి(తాడిపత్రి), జులై 22, ప్రభాతవార్త**

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డా..జేసీ ప్రభాకర్‌రెడ్డా అనే సందేహం ప్రతి ఒక్కరికీ కలుగుతోందని, నియోజకవర్గంలోని ప్రజలపైనా, అధికారుల పైనా ప్రభాకర్‌రెడ్డి పెత్తనం చెలాయించడానికి ఆయన ఎవరని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. యాడికిలోని వైకాపా కార్యాలయంలో బుధవారం ఆయన తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) విషయంలోనూ, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిన విషయంపైనా, పోలీసులు, తెదేపా నాయకులు అవలంబిస్తున్న అణచివేత పద్ధతులను ఎదుర్కోవడం పైనా ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా సానుభూతిపరుల ఓట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించే కొందరు అధికారులు వైకాపా సానుభూతి పరులు, తటస్థుల ఓట్లను నిష్కారణంగా తొలగిస్తే ఆయా అధికారుల ఇళ్లవద్దకు వెళ్లి నిరసనలు వ్యక్తం చేస్తామని పెద్దారెడ్డి హెచ్చరించారు. తాడిపత్రి పట్టణంలో ఎవరూ అడిగేవారు లేరని పోలీసు అధికారులు పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, గంజాయి, మద్యం సేవించిన కొందరు అకతాయిలు ప్రజల ఇళ్లమీదకు వెళ్లి ఖాళీ సీసాలు విసరడం వంటి చర్యలకు పాల్పడుతున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారని, గంజాయి విక్రయాలు, మట్కా, పేకాట వంటి జూదాలు నడిపిస్తున్న వారితో మామూలు తీసుకునే బదులు వారే తమ సిబ్బందితో వాటిని నిర్వహిస్తే మరింత ఎక్కువ సంపాదించుకోవచ్చని పోలీసు అధికారుల తీరును ఎద్దేవా చేశారు. హైకోర్టు ఆదేశాలున్నప్పటికీ ఎమ్మెల్యే కార్యక్రమాలను సాకుగా చూపుతూ తనపై ఆంక్షలు విధిస్తూ పోలీసులు హైకోర్టును ధిక్కరిస్తున్నారని ఆయన అన్నారు. తాను ఒక కార్యక్రమాన్ని చేపట్టిన తరువాత ఎమ్మెల్యే, ఆయన తండ్రి అప్పటికప్పుడు కార్యక్రమాన్ని తలపెట్టడం, దానికి పోలీసులు వత్తాసు పలకడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇలా ఎన్ని అడ్డంకులు సృష్టించినా నియోజకవర్గంలో వారంలో మూడు రోజులు పర్యటిస్తానని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించేది లేదని ఆయన అన్నారు. తాను కాని, తమ పార్టీ నాయకులు గాని తెదేపా నాయకులను, కార్యకర్తలను నిష్కారణంగా ఎలాంటి ఇబ్బందులకు గురిచేశామో ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన కోరారు. తన కొడుకు ఎమ్మెల్యే కావడంతో జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రతి ఒక్కరిపై దుర్భాషలాడటం సమంజసమేనా అని, తమ ఇంటిలోని మహిళలు వారిస్తున్నా తెదేపా నాయకులు, కార్యకర్తలు తిట్లు తింటూనే జేసీ ఇంటి వద్దకు పోతున్నారంటే ఆత్మాభిమానం చంపుకునే వెళుతున్నారని వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని పోలీసులు ఎమ్మెల్యే చెబుతుంటే వింటున్నారా..జేసీ ప్రభాకర్‌రెడ్డి చెబుతుంటే వింటున్నారా అంటూ ఆయన ప్రశ్నించారు. తప్పు చేసినా, చేయకపోయినా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై నాన్‌బెయిలబుల్ కేసులు, అధికార పార్టీ వారిపై బెయిలబుల్ కేసులు నమోదు చేస్తూ పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పెద్దారెడ్డి ఆరోపించారు. తమపై ఒత్తిడి ఉందంటూ పోలీసులు వైకాపా నాయకులను అనసవరంగా బైండోవర్ల పేరుతో వేదిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా భయాందోళనలు సృష్టించడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని, ఇది ఇలాగే కొనసాగితే ఆయా పోలీసు స్టేషన్ల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులకు సమస్యలు సృష్టిస్తే పరామర్శించడానికి కచ్చితంగా ఆయా గ్రామాలకు వస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వైకాపా నాయకులు బాలా రమేష్‌బాబు, వెన్నపూస వెంకట్రామిరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, కన్వీనరు సంజీవ రాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు పద్మనాభరెడ్డి, ఔకు రాజు, చలమారెడ్డి, నాయకులు రాగుల వెంకట్రామిరెడ్డి, కొమ్ము ప్రసాద్, సాంబశివుడు, తలారి నాగేష్, అశోక్, రాముడు, కొట్టే వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి రామాంజులు రెడ్డి, బాలగంగయ్య, వెన్నపూసకేశవరెడ్డి, నాగేంద్రరెడ్డి, చిన్నవెంకటనాయుడు, వేలూరు జగదీష్, మంగళ రామసుబ్బయ్య, మహిళా నాయకురాలు బోరెడ్డి లక్ష్మీదేవి, సంజీవరెడ్డి, నాగరాజు యాదవ్, తమ్మెట ఆదినారాయణ, నాగరాజు, నజీర్, రామేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేపు పాఠశాలల్లో మెగా పీటీఎం...!

- నిర్వహణకు రూ.52 లక్షలు మంజూరు
- హాజరుకానున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు




**అనంతపురం న్యూటౌన్, జులై 22 ప్రభాతవార్త**

ఈనెల 24వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్ (మెగా పీటీఎం) కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వము రూ.54 లక్షల రూపాయలను మంజూరు చేసింది. వెంటనే ఆ నిధులను పాఠశాలలో ఖాతాల్లో కూడా జమ చేశారు.

అనంతపురం జిల్లావ్యాప్తంగా 1,724 పాఠశాలల్లో 1,67,434 మంది విద్యార్థులు చదువుతున్నారు. 10,499 టీచర్లు పనిచేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాలల్లో మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఈనెల 24వ తేదీ శుక్రవారం కూడా మెగా పీటీఎం ను నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు, టీచర్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకి సంబంధించి రాబోయే సంవత్సరంలో, ఇంతకు ముందు సంవత్సరంలో ఏ విధంగా చదివి ఉన్నారు, అదే కాకుండా రాబోయే సంవత్సరంలో ఏం చేయబోతున్నాము అన్నది అక్కడ తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా మాట్లాడనున్నారు.

### మినిట్ టు మినిట్ కార్యక్రమం :

శుక్రవారం ఉదయం 9:00 గంటల నుంచి 09:30 గంటల వరకు మెగా పీటీఎం ప్రారంభోత్సవం, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తదితరులు సీట్లలో కూర్చోవడం ఉంటుంది. ఉదయం 09:30 గంటల నుంచి 10:50 గంటల వరకు వన్ అండ్ వన్ ఇంటరాక్షన్, లీప్ యాప్ గురించి తెలపడం, కెరీర్ గైడెన్స్, స్కిల్ ఎడ్యుకేషన్, గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, వాటి గురించి వీడియోలు ద్వారా తెలియజేయడం, జిఎఫ్ఎల్ఎన్ యాక్షన్ ప్లాన్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించడం, ఎస్ఎస్సి రిజల్ట్స్, ప్రభుత్వ పథకాలు, ముఖ్యమైన కార్యక్రమాల గురించి తెలపడం, తదితర అంశాలు, కార్యక్రమాల గురించి తెలియజేయడం జరుగుతుంది. ఉదయం 10:50 నుంచి 11 గంటల వరకు టిఎఆర్ఎల్ కిట్, ఎస్ఆర్కెవిఎం కిట్, స్పోర్ట్స్ మెటీరియల్, చిల్డ్రన్ మెటీరియల్ అండ్ మదర్ యాక్టివిటీలు, ఫోటో గ్యాలరీ ఉంటుంది. 11 గంటల నుంచి 11:20 గంటల వరకు తల్లులకు రంగోలి/ లెమన్ స్పూన్ / మ్యూజికల్ చైర్స్, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 11:25 గంటల నుంచి 12:45 గంటల వరకు ఇన్విటేషన్, మా తెలుగు తల్లికి ప్రేయర్, పాఠశాల హెచ్ఎం స్కూల్ అకాడమిక్ ప్రోగ్రస్ తెలపడం, తల్లికి వందనం గ్రూప్ డాన్స్, స్కూల్ టాపర్ స్పీచ్, లీప్ యాప్ టెస్టిమోనియల్ యాప్ ఉపయోగం గురించి తెలపడం, డ్రగ్స్ వద్దు బ్రో స్పీచ్, మిగతా 3లో...

# ఏపీఐఐసి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



అధికారులకు సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి**

కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ల అధ్యక్షతన జిల్లాలో కొనసాగుతున్న భూసేకరణ, ఏపీఐఐసీ పారిశ్రామిక పార్కులు , హెచ్.ఎన్.ఎస్.ఎస్ ప్రధాన కాలువ ద్వారా 195 చిన్న నీటిపారుదల చెరువులకు నీటిని మళ్లించే పనుల పురోగతిపై ఆయా శాఖల ఉన్నత అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాల్లో జరుగుతున్న ల్యాండ్ అక్విజిషన్ ప్రాజెక్టులు, ప్రాజెక్టుల వారీగా సాధించిన ప్రగతిని అధికారులు వివరంగా వెల్లడించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కోర్టు వివాదాలు లేని మిగిలిన భూములకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన ఎక్స్ గ్రేషియా, పరిహారం నిధులను ఆలస్యం లేకుండా విడుదల చేయాలన్నారు. పారిశ్రామిక పార్కుల భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ఏపీఐఐసీ అధికారులకు స్వాధీనం చేయాలనీ, పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చెరువులకు నీటి తరలింపు ప్రక్రియలో మిగిలి ఉన్న ఎంజాయ్‌మెంట్ సర్వేలను వెంటనే పూర్తి చేసి, పనులు ముందుకు సాగేలా రెవెన్యూ, హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పర్యవేక్షక అధికారులు, ఆర్డీఓలు, ఏపీఐఐసీ అధికారులు, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఇంజనీర్లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

తుంగభద్ర సమాంతర కాలువ నిర్మాణం చేపట్టాలి 4 >>

# ఆ కార్యదర్శిపై ప్రత్యేక అభిమానం

**మేజర్ పంచాయతీలన్నిటికి ఆయనే ఇంచార్జ్**

**హిందూపురం పంచాయతీరాజ్ శాఖలో అందలం ఎవరి కోసం**

హిందూపురం టౌన్ జూలై 21 ప్రభాతవార్త

హిందూపురం మండలంలోని కొటిపి పంచాయతీ కార్యదర్శిపై ఆ శాఖ మండల స్థాయి అధికారులు ప్రత్యేక అభిమానం చూపుతున్నారు. ఇందుకు ఉదాహరణ మంగళవారం ప్రభాతవార్త దినపత్రికలో స్వచ్ఛ గ్రామాల లక్ష్యం గాలికి పేరుతో ఎస్డబ్ల్యూపిసి షెడ్డు నిరుపయోగంగా ఉండడంపై ప్రత్యేక కథనం వెలువడింది. దీనిపై అధికారులు స్పందిస్తూ ఎస్ డబ్ల్యూపిసి షెడ్డు వినియోగంలో ఉందని, కొటిపి గ్రామంలో అమ్మవారి ఆలయం ఉండడం వల్ల చెత్తాచెదారం చెల్లాచెదురుగా పడి ఉంటుందని ఇది సర్వసాధారణమని కవర్ చేసుకోవచ్చారు. అంటే ఆలయం ఉన్నచోట శుభ్రం చేయాల్సి న బాధ్యత లేదా అన్నది ప్రశ్న. ఇదిలా ఉండగా కొటిపి రెగ్యులర్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు గతంలో హిందూపురం మండలంలోని మేజర్ పంచాయతీ అయిన కిరికెర పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అనంతరం కిరికెరకు కొత్త పంచాయతీ కార్యదర్శి రావడంతో ఆయన అక్కడ నుంచి రిలీవ్ అయ్యారు. ఆ వెనువెంటనే మండలంలోని మరో మేజర్ పంచాయతీ అయిన గోలాపురం పంచాయతీ కార్యదర్శిగా ఆయనకు మరొక్కసారి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆ కార్యదర్శి ఎక్కడ పనిచేసినా జేబులు నింపుకోవడం తప్ప పంచాయతీ అభివృద్ధికి కృషి చేసినట్టు దాఖలాలే లేవు అలాంటి సెక్రటరీపై మండల స్థాయి అధికారులకు ఎందుకింత ప్రత్యేక అభిమానం అంటూ ఆ శాఖ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జెసి

హిందూపురం టౌన్ జూలై 22 ప్రభాతవార్త

ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై బుధవారం హిందూపురంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నాణ్యతతో నిర్వహించాలని సూచించారు. బిఎల్వోలు ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్లను గుర్తించి అనర్హులను తొలగించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఏఎస్డి, డీ.ఎస్.ఈ, అనొమలైస్లను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ప్రతి పోలీస్ స్టేషన్లో ఎన్నికల రికార్డులు ఎప్పటికప్పుడు సవరించి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి నిర్దేశించిన బడుగు లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమరేంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఐఐటిలో ఇడుపులపాయ సీటు సాధించిన బెలుగుప్ప ఉన్నత పాఠశాల విద్యార్థి

బెలుగుప్ప. జూలై 22ప్రభాత వార్త.

బెలుగుప్ప ఉన్నతపాఠశాలలో 20252026 వ సంవత్సరంలో ఎస్ .హార్షవర్ధన్ రెడ్డి (పుట్టుకతోనే మాటలు రావు చెవులు వినిపించవు) దీనినీ దీనిలీ సమస్య ఉన్నప్పటికీ పదవ తరగతి పరీక్షల్లో 400 మార్కులకు గాను 248 మార్కులతో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. 20262027 అకాడమిక్ సంవత్సరానికి గాను ఇడుపులపాయలోనే Rajiv Gandhi University of knowledge technologies RK Valley Campus లో IIIT కి PH కోటాలో సెలెక్ట్ కావడం జరిగింది. ఈ సందర్భంగా బెలుగుప్ప మండల విద్యాశాఖ అధికారులు లీనివి1 గోవిందరాజులు గారు , లీనివి2 హరికృష్ణ గారు మరియు బెలుగుప్ప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ గారు, సీనియర్ ఉపాధ్యాయురాలు సరిత గారు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం హార్షవర్ధన్ రెడ్డిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉన్నత విద్యా సంస్థలో సీటు సాధించినందుకు హార్షవర్ధన్ రెడ్డిని ఆశీర్వదిస్తూ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మరింత కష్టపడి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

# యువకుడి ప్రాణం తీసిన ఆన్లైన్ బెట్టింగ్

డి.హిరెహాళ్ జులై 22 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకున్న గౌరీశంకర్(27)

ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ యువకుడి నిండు ప్రాణాలు బలిగొన్న సంఘటన డి.హిరెహాళ్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బుధవారం ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి అందించిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన కురుబ గౌరీశంకర్(27) ఆన్లైన్ బెట్టింగ్ కు అలవాటు పడి అప్పులు చేయడంతో అప్పుల భారం అధికమై అప్పులిచ్చిన వారిబాధలు తట్టుకోలేక మంగ ళవా రంరాత్రి పొద్దుపోయాక తనఇంట్లోనే ఉరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్.ఐ. చెప్పారు. మృతుడు మండల పరిధిలోని సాయి బాలాజీ ఫ్యాక్టరీలో పనిచేస్తూ జీవనం సాగించే వాడని గత కొన్ని నెలలుగ ఆన్లైన్లో ట్రేడింగ్కు అలవాటు పడ్డాడని ఎస్ఐతెలిపారు. బెట్టింగ్ కోసం తెలిసినవారిదగ్గర అప్పులుచేసిఆన్లైన్ ట్రేడిం గ్లో నష్టపోయి అప్పులు తీర్చలేక మార్గంలేక తమ ఇంటి బెడ్రూమ్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన చెప్పారు. మృతుడి తల్లి లక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ఎస్.ఐ. తెలిపారు. తనకు ఇద్దరుకొడుకులు కాగమృతుడు చిన్న కుమారుడని అవివాహితుడని మృతుడు తల్లి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై చెప్పారు.

# విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆనందం తల్లికి వందనం

డి.హిరెహాళ్ జూలై 22 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎంఈఓ 2 సనోవర్ భాష

విద్యార్థుల తల్లిదండ్రుల్లో తల్లికి వందనం ఆనందింపజేసింది. సూపర్ 6 హామీల్లో భాగంగ కూటమి ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు జమ చేసింది. వివరాల్లోకి వెళితే బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకం నిధులు డి.హిరెహాళ్ మండలం పరిధిలో రూ.13,17,45000కోట్ల తల్లికి వందనం నిధులు మంజూరయ్యాయి. ఎంఈఓ 2 సనోవర్ భాష అందించిన వివరాల మేరకు మండలంలో 9204 మంది విద్యార్థులు ఉన్నారని అందులో 8783 మంది విద్యార్థులకు తల్లికి వందనం నిధులు తల్లుల ఖాతాల్లో జమయాయని ఆయన వివరించారు. మరో 4021 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం నిధులు వివిధ కారణాలవల్ల మంజూరు కాలేదని మరో 214 విద్యార్థులకు సంబంధించి తల్లికి వందనం నిధుల విషయమై వెరిఫికేషన్ జరుగుతోందని ఈ విద్యార్థులకు త్వరలోనే తల్లికి వందనం నిధులు మంజూరు అవుతాయని ఎంఈఓ చెప్పారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పది ఎకరాల భూమి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు, 300ల యూనిట్లువిద్యుత్ బిల్లు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలకు, ఉద్యోగుల పిల్లలైన విద్యార్థులకు తల్లులకు తల్లికి వందనం నిధులు వర్తించవని ఎంఈఓ చెప్పారు. అంగనవాడి, ఆశ కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు పిల్లలైన విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన తల్లికి వందన పథకం వర్తిస్తుందని ఎంఈఓ తెలిపారు.

# తాగునీటి కోసం ప్రజలు కటకటా

అందని ద్రాక్ష లాగా మారిన శ్రీరామ్ రెడ్డి త్రాగునీరు

కుందుర్పి జూలై 22 (ప్రభాత వార్త)

మండల కేంద్రంలోని తాగునీటి సమస్య చాలా ఉంది అధికారులు మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు గతంలో మండల కేంద్రానికి ప్రజలకు సరిపడే శ్రీరామ్ రెడ్డి వాటర్, సత్యసాయి వాటర్ లభించేవి కొన్ని నెలలగా శ్రీరామ్ రెడ్డి వాటర్ కానీ, సత్యసాయి వాటర్ కానీ, రాకపోవడంతో నాన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుని ప్రజలకు తాగునీటి సమస్య తీర్చాలని కోరుతున్నాను

# సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కార్యకర్తలు బాధ్యత వహించాలి... బిజెపి

రాయదుర్గం టౌన్ , జూలై 22 ప్రభాతవార్త..

మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, యువకులు భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి దేశవ్యాప్తంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తూ అనేక రాష్ట్రాల అభ్యున్నతి కోసం అహర్నిశములు పనిచేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి పార్టీలో సభ్యత్వం పొందాలని రాయదుర్గం ఇంచార్జ్, మాజీ జిల్లా అధ్యక్షులు నాని, అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో రాయదుర్గం మండలంలోని వివిధ గ్రామాల యువకులతో పార్టీ కార్యకర్తలను పై చర్చించిన అనంతరం పార్టీలో ఆహ్వానిస్తూ సభ్యత్వం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. గౌరవ ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులైన 13 మంది కి పట్టణంలోని మాజీ జిల్లా కార్యదర్శి నాని సమక్షంలో, వారికి డిజిటల్ సభ్యత్వం డాక్టర్ శివ రుద్రయ్య కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగరాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మసముద్రం మండలంలో డెంగ్యూ నివారణ మాసోత్సవ కార్యక్రమం



డెంగ్యూ మాసోత్సవ కార్యక్రమం

బ్రహ్మసముద్రం జూలై 22 ప్రభాతవార్త

మండలంలో డెంగ్యూ నివారణ మాసోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆదేశాల మేరకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య ఆధ్వర్యంలో చెలిమేపల్లి, భైరసముద్రం గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీవెళ్లి డెంగ్యూవ్యాప్తికి కారణమయ్యే నీటినిల్వలను పరిశీలించారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి ట్యాంకులు, పూల కుండీలు తదితర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. డెంగ్యూ దోమల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించండి.. వారానికి ఒకసారి నీటి పాత్రలను ఖాళీ చేసి శుభ్రం చేయండి, వేపాకుపొగ దోమకుసెగ, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన పరిసరాలే డెంగ్యూకు శాశ్వత పరిష్కారమని వివరించారు.జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ రహిత బ్రహ్మసముద్రం మండలం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నీరు నిల్వ ఉన్న చోట్ల అబేట్ ద్రావణం చల్లించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పీహెచ్ఎన్ ఆది బయమ్మ, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ఎంఎల్ హెచ్ పీ చైత్ర, ఎఎన్ఎం సన్న లింగమ్మ, పంచాయతీ సెక్రటరీ అనిల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాఘవేంద్ర, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు గౌరమ్మ, సునీత, ఈశ్వరమ్మ, మారెక్క, గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.

# 125 మందికి రెండవ విడతగా అక్రిడిటేషన్ల జారీ డిఆర్ఓ కొండయ్య

పుట్టపర్తి, జూలై 22, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లాలో అర్హులైన 125 మంది జర్నలిస్టులకు రెండవ విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపిందని డిఆర్ఓ కొండయ్య తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు డిఆర్ఓ కొండయ్య అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ కొండయ్య మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నం 84 నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకనూ అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి, వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి మూడవ సమావేశం లో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రజలు పాత్రికేయులు భాగస్వామ్యం కావాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. పాత్రికేయ రంగం ద్వారా సమాజానికి విలువైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి టి. భరత్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ ఏఈఐఈ రామాంజనేయులు , ఏపీఎస్ఆర్టీసీ నుండి ఉషారాణి, భాస్కర్ డిఎమ్ హెచ్ఓ నుండి డాక్టర్ సునీల్ సాగర్, జిల్లా అక్రిడిడేషన్ కమిటీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు పుల్లయ్య, చక్రపాణి, కెవి సుబ్బయ్య,శంకరప్ప, శివకుమార్ ,గోవర్ధన్ రెడ్డి, శివరామకృష్ణ, వెంకటరమణప్ప, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితులను నమ్మరాదు

- అర్బన్ సిఐ రామారావు



మాట్లాడుతున్న సిఐ రామారావు

గుత్తి, జూలై 22 ప్రభాతవార్త

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ అపరిచితులను నమ్మరాదని అర్బన్ సిఐ రామారావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బందే నవాజ్ ప్రధానోపాధ్యాయుడు సుంకన్న అధ్యక్షతన మహిళా భద్రత, సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత మెసేజ్లను ఓపెన్ చేయరాదన్నారు. తెలియని వ్యక్తులతో ఫోన్లో మాట్లాడరాదన్నారు. అవసరమైన వారు 100కు సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు భద్రత, స్త్రీ శక్తి యాప్, బాల్యవివాహాలు, తదితక అంశాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఢిల్లీ గడ్డలో కాక్రోచ్ ముసుగులో...ఆక్రోచపు చర్యలు

- ఢిల్లీ ఘటనను ఖండించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్



బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

గోరంట్ల, జూలై 22 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా ఢిల్లీలో కాక్రోచ్ పార్టీ ముసుగులో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుర్మార్గ రాజకీయ క్రీడను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎంశేఖర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలపటం ప్రతి ఒక్కరికి హక్కు ఉందని దాన్ని బిజెపి స్వాగతిస్తోందన్నారు. కానీ నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ చాలా తీవ్రంగా స్పందించారన్నారు. దీనిపై ఇప్పటికే నిందితులను అరెస్ట్ చేయటం జరిగిందన్నారు. దీని వెనుక ఏవ రున్నారు వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేదిలేదని కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ స్పష్టం చేశారన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు భంగం వాటిల్లే ఏ చర్యకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. అయినా విద్యార్థుల ఆందోళన ముసుగులో కాంగ్రెస్ నీచ రాజకీయం చేయటం హేయమైన చర్యన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులతో ఇక భవిష్యత్తులో అధికారంలోకి వచ్చే అవకాశం లేదని ఇలా దొంగ దార్లతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని చూస్తున్నారన్నారు. వారు చేసే ఇటువంటి జిమ్మిక్కులు నమ్మేస్థితిలో దేశప్రజలు లేరన్నవిషయం గుర్తించాలన్నారు. నిజంగా విద్యార్థులు చేస్తున్న ఆందోళన అయితే ఇలా రాజీనామాలు చేయకపోతే దేశం ముక్కలుఅవుతుంది తగులబెడతాం అనేపదాలు వాడతారా అని ప్రశ్నించారు. విద్యార్థుల ముసుగులో కాంగ్రెస్ సంఘ విద్రోహ శక్తులు దేశ నాశనాన్ని కోరే ప్రకాష్రాజ్ లాంటి నీచులు ఉన్నారన్నారు. సంఘ విద్రోహ శక్తులు ఈ ముసుగులో చొరబడ్డాయని ఖబర్దార్ ఇటువంటి చౌకబారు రాజకీయాలు చేస్తే ఈ దేశంలో ముక్త కాంగ్రెస్ నడుస్తోందని ఇక భవిష్యత్తులో దేశం నుండే కాంగ్రెస్ హటావో అనే పరిస్థితికి చేరుకుంటుందని ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీకి హెచ్చరిస్తున్నామన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించాలని గరికపాటికి ఆహ్వానం

**-వీరభద్రాలయం చైర్మన్ వేణుగోపాలరావు**

లేపాక్షి, జూలై 22 ప్రభాతవార్త



గరికపాటికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న లేపాక్షి ఆలయ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు

లేపాక్షి వీరభద్రాలయాన్ని సందర్శించాలని ఆధ్యాత్మిక ప్రవచనకర్త, బ్రహ్మశ్రీ గరికపాటి లక్ష్మీనరసింహారావును లేపాక్షి ఆలయ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు సాదరంగా ఆహ్వానించారు. హైదరాబాదులో గరికపాటి లక్ష్మీనరసింహారావును ఆలయ చైర్మన్ వేణుగోపాలరావు ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ అభివృద్ధికి తాము చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. దివ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా తాను స్వచ్ఛందంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఇటీవల శృంగేరి పీఠాధిపతి ఆలయానికి రావడం జరిగిందన్నారు. అదేవిధంగా మీరు కూడా లేపాక్షి ఆలయాన్ని సందర్శించి కొద్ది రోజులపాటు ఆలయంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు చేయాలని ఆహ్వానించామన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించిన గరికపాటి సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలోనే లేపాక్షి ఆలయాన్ని సందర్శిస్తానని, ఆధ్యాత్మిక ప్రవచనాలకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తనకు సూచించారని ఆలయ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు తెలిపారు.

# గుత్తి మున్సిపాలిటీలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పర్యటన

గుత్తి, జూలై 22 ప్రభాతవార్త



ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్కు మొక్క అందజేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీలో బుధవారం జిల్లా ట్రైనింగ్ అసిస్టెంట్ కలెక్టర్ సూయాష్కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్కమిషనర్ జబ్బార్మియా మొక్క అందజేసి స్వాగతంపలికారు. అనంతరం ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్యం, నీటి సరఫరా, మున్సిపల్ కార్యాలయం నిర్వహణ, రాబడి వ్యయం, ఈఆఫీస్ నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఎస్టిపి ప్లాంట్ను తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్మేనేజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్రెడ్డి,ఆర్ఒదాశరథి, ఏఈలుగోవిందప్ప,సాయికిరణ్, రవికుమార్, చంద్రశేఖర్, ఫయాజ్ అహ్మద్, నాగార్జున, పల్లవి, ఫరీన్, పాల్గొన్నారు.

# ఉరవకొండ నియోజకవర్గంలో 2,04,275 ఈఎఫ్ల డిజిటలైజేషన్ పూర్తి

**-నియోజకవర్గంలో 21,912 అన్ కలెక్టబుల్ ఎన్యుమరేషన్ ఫారాలు**

**-విలేఖరుల సమావేశంలో తహశీల్దార్, ఏఈఆర్వో పి.జి.అరుణ**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ పి.జి.అరుణ. చిత్రంలో ఈడీటీ వరప్రసాద్

ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త

ఉరవకొండ-149 అసెంబ్లీ నియోజకవర్గంలోని 260 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 2,26,187 మంది ఓటర్లు ఉండగా ఎస్ఐఆర్-2026లో భాగంగా ఇప్పటివరకు 2,04,275 మంది ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించి వాటిని డిజిటలైజేషన్ (90.31శాతం) పూర్తి చేయడం జరిగిందని మండల తహశీల్దార్, ఏఈఆర్వో పి.జి.అరుణ తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్తో కలిసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పి.జి.అరుణ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ కలెక్టబుల్ ఎన్యుమరేషన్ ఫారాలు 21,912 ఉండగా చనిపోయిన వారు 8,712 మంది, శాశ్వితంగా మరో ప్రాంతానికి తరలిపోయినవారు 5,579 మంది, మరొకచోట ఎన్యుమరేషన్ చేయించుకున్నవారు 5,157 మంది, ఆబ్సెంట్ ఓటర్లు 2,450, ఇతరులు 14 మంది ఉన్నారన్నారు. ఉరవకొండ మండలంలో 68,356 మంది ఓటర్లకుగాను 60,453 మంది ఎన్యుమరేషన్ ఫారాలు (88.44), విడపనకల్లు మండలంలో 44,808 ఓటర్లకుగాను 41,389 మంది ఎన్యుమరేషన్ ఫారాలు (92.37శాతం), వజ్రకరూరు మండలంలో 43,902 మంది ఓటర్లకుగాను 39,526 మంది ఎన్యుమరేషన్ ఫారాలు (90.03శాతం), బెలుగుప్ప మండలంలో 36,682 మంది ఓటర్లకుగాను 33,111 మంది ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాలు (90.26శాతం), కూడేరు మండలంలో 32,439 మంది ఓటర్లకుగాను 29,796 మంది ఎన్యుమరేషన్ ఫారాలు (91.85శాతం) డిజిటలైజేషన్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 24వ తేదీతో డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందని తహశీల్దార్ పి.జి.అరుణ వివరించారు.

# మంత్రి పయ్యావుల కేశవ్ను విమర్శించే అర్హత విశ్వేశ్వర్రెడ్డికి లేదు

**తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన తెలుగుదేశం పార్టీ నాయకులు**





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

బెలుగుప్ప జూలై 22. ప్రభాతవార్త

మండలకేంద్రంలో టీడీపీకార్యాలయంలో పత్రికవిలేఖరులతో టీడీపీ నాయకులు మాట్లాడుతూ అభివృద్ధిఅంటే పయ్యావుల కేశవ్తోనే సాధ్యమని అటువంటి నాయకుడిని విమర్శించే స్థాయి లేదని ఉరవకొండ వైసీపీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్రెడ్డిపై టిడిపినాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు జిల్లా కార్యదర్శి మల్లికార్జున మండల కన్వీనర్ సునీల్ పెద్ద తిప్పయ్య రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోట్లాది రూపాయలుతో ఉరవకొండ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూఉంటే అవి నీకుకనిపించవా అని విశ్వేశ్వర్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు 2014 హంద్రీనీవా పనులు 80శాతం పూర్తి చేస్తే మీరు అధికారంలో వచ్చిన తర్వాత హంద్రీనీవా కాలువ పనులకు గంపెడు మట్టి అయినావేయలేదని ప్రశ్నించారు రాష్ట్రంలో ఉరవకొండ నియోజకవర్గంలోని రైతాంగానికి సానుకూలంగా ఎకరాలకు సాగునీరు డ్రిప్పు ఇరిగేషన్ బ్రతకాన్ని తీసుకుని వస్తే ఆ పనులకు అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు కొనసాగించకుండా కోట్లాది రూపాయలు డ్రిప్పు పరికరాలు ను నిరుపయోగంగా పడేశారని గుర్తు చేశారు దివంగతి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హంద్రినివాస్ రాయలసీమ ప్రాజెక్టుగా ఏర్పాటు చేస్తే మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు15 సంవత్సరాల్లో హంద్రీనీవాపనులను పూర్తిచేసి వేలఎకరాలకు నీరు అందించారు ఉరవకొండ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధికార్యక్రమాలు చేస్తూఉంటే ఓర్వలేక ఉన్నావని ప్రశ్నించారు ఈరెండు సంవత్సరాలలో సిమెంటు రోడ్లు బూదుగుమ్మ రామ్సాగరం బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తున్నారు అభివృద్ధిఅంటే ఇదేకదా అనిఅన్నారు రాబోయేసంవత్సరాలలో మన రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మన ఆర్థికశాఖమంత్రి పర్యాయవల కేశవ్ గారుచేస్తారని ధీమాతోఅనంతపురం జిల్లాప్రజలు రైతులు కోరుకుంటున్నారు.

# అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

పుట్టపర్తి, జూలై 22, ప్రభాతవార్త :

శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి ,పెనుకొండ రెవెన్యూ డివిజన్ల పరిధిలో గల 5 ఐసీడీఎస్ ప్రాజెక్టులైన పుట్టపర్తి, ఓడిసి, సోమందేపల్లి, పెనుకొండ, హిందూపురంలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కె. ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు. 25 072026 ఉదయం 10:30 లకి పుట్టపర్తి లోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, అలాగే 28072026 ఉదయం 10:30 లకి పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నందు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఉరవకొండలో క్షుద్రపూజల కలకలం..!

**- హరిజనోద్ధరణ హాస్టల్ ఆవరణంలో నిర్వహణ - పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలోనే ఘటన - ఘటనా స్థలంలో పుర్రె, ఎముకలు గుర్తింపు**







ఉరవకొండలోని హరిజనోద్ధరణ హాస్టల్ ఆవరణంలో జరిగిన క్షుద్రపూజలు నిర్వహించిన దృశ్యం , జంతువు పుర్రె, ఎముకలు, కుండ తదితర అంశాలు

ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త

ఉరవకొండలో క్షుద్ర పూజల నిర్వహణ కలకలం రేపుతోంది. పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలోగల పాడుబడ్డ హరిజనోద్ధరణ హాస్టల్ ఆవరణంలో క్షుద్ర పూజలు జరుగగా అక్కడ ఒక దీపం, దానికి ఎదురుగా జంతువు పుర్రె, ఎముకలు, పూలు,టెంకాయ, పసుపు,కుంకుమతో పాటు ఆప్రదేశంలో రక్తపుమరకలు స్పష్టంగా కనిపిస్తున్నారు. ఈ పూజలు మంగళవారం రాత్రి చీకటి పడిన తరువాత జరిగినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే... క్షుద్రపూజలు సాధారణంగా ఎవరికైనా కీడ తలపెట్టడానికి, ఎవరినైనా వశపర్చుకోవడానికి నిర్వహిస్తారని తెలిసిందే. ఈక్రమంలోనే పట్టణంలోని ప్రధాన రహదారికి పక్కనగల హరిజనోద్ధరణ హాస్టల్ ఆవరణంలో ఈ పూజలు ఎందుకు, ఎవరు,దేనికోసంనిర్వహించి ఉంటారన్నది తెలియ రావడంలేదు. రెండు రాళ్లను పేర్చి దాటిపై బండ పరిచి రాళ్ల మధ్యలో దీపాన్ని వెలిగించి జంతువు పుర్రె, ఎముకలు ఉంచి ఆ ప్రాంతంలో రక్తం, పసుపు, కుంకుమ చల్లి పూజలు నిర్వహించినట్లు అక్కడ లభించిన వస్తువులను బట్టి తెలుస్తోంది. మంగళవారం రాత్రి అక్కడ క్షుద్ర పూజలు జరుగుతున్నాయని ఎవరో కొందరు యువకులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు రాత్రి 10 గంటల సమయంలో అక్కడికి చేరుకోగా అప్పటికే క్షుద్ర పూజల నిర్వాహకులు పరారైనట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే పోలీసులు అక్కడ క్షుద్ర పూజలకు వినియోగించిన వస్తువులను గుర్తించి చిందర వందర చేసినట్లు సమాచారం. కాగా హరిజనోద్ధరణ హాస్టల్కు సంబంధించిన కోట్ల రూపాయలు విలువైన స్థలంపై చాలా కాలంగా వివాదం నడుస్తోంది. స్థలం రికార్డులను కొందరు స్వార్థపరులు తారుమారుచేసి హస్తగతం చేసుకోవడానికి యత్నిస్తున్నారని ఎస్సీ



సామాజికవర్గం వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తూ వస్తోంది. అయితే సదరు స్థల వివాదాన్ని అధికారులు సైతం ఎటూ తేల్చకుండా నాన్చుతుండగా ఇప్పుడు ఆ స్థలంలోనే క్షుద్ర పూజలు జరుగడం పలు అనుమానాలకు తావిస్తోంది. క్షుద్ర పూజలు ఇక్కడ ఎందుకు, ఎవరు చేశారన్న విషయమై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేయాల్సి ఉంది.

# పామిడిలో పలుచోట్ల చోరీలు

❖ రాత్రి పోలీసుల గస్తీ.. నిఘా వైఫల్యమే కారణమా..?
❖ రెండురోజుల్లో పలు గృహాల్లో చొరబడ్డ అగంతకులు
❖ పెద్దఎత్తున బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరణ



సుగునాథరెడ్డి ఇంటి వాకిలికి ఉన్నటువంటి చిలుకును ధ్వంసం చేసిన దొంగ





చోరుడు బంగారు ఆభరణాలు, నగదును దోచుకెళ్ళిన ఇంటిలోని బీరువాలు ఇవే.

**పామిడి, జులై 22 ప్రభాతవార్త**

పట్టణంలో పలుచోట్ల జరిగిన చోరీలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. సోమవారం వేకువజామున మంజూ థియేటర్‌రోడ్డు, టీచర్స్ కాలనీల్లో మంగళవారం అర్ధరాత్రి స్టేట్‌బ్యాంకు వెనుక ప్రాంతంలోని గృహాలోకి చొరబడ్డ అగంతకులు పెద్దఎత్తున బంగారు, వెండి ఆభరణాలు, నగదును దోచుకెళ్ళటం చర్చానీయాంశంగా మారింది. రాత్రి సమయాల్లో పోలీసుల గస్తీ.. నిఘా వైఫల్యమే చోరీలకు ప్రధాన కారణమా.. అన్న అనుమనాలు రేకేత్తుతున్నాయి. సోమవారం వేకువజామున టీచర్స్ కాలనీలోని చిన్నకుళ్ళాయప్ప కుటుంబం తిరుపతికి వెళ్ళటాన్ని గుర్తించిన చోరులు ఆయన ఇంటిలో 90 తులాల వెండి, 3 తులాల బంగారు, రూ.30 వేల నగదు చోరీకి పాల్పడటం అదేరోజు మంజూ థియేటర్ రోడ్డులోని నరేంద్రకుమార్ కుటుంబం తిరుపతి, అరుణాచలం, శ్రీరంగం వెళ్ళటాన్ని గమనించిన చోరులు ఇంటిలోకి చొరబడి ఒకటిన్నర కేజీ వెండి, 5 తులాల బంగారు, రూ.65 వేల నగదును అపహరించుకెళ్ళటంతో బాదితులు పోలీసులను ఆశ్రయించారు. ఇక మంగళవారం అర్ధరాత్రి స్టేట్‌బ్యాంకు వెనుక ప్రాంతంలో నివాసముంటున్న మా ఇంటిలోకి చొరబడ్డ చోరుడు బీరువాలోని రూ.15 వేల నగదు, 15 తులాల బంగారు ఆభరణాలను అపహరించినట్లు పోలీసులకు తెలియజేయటం జరిగిందని బాదితుడు సుగునాథరెడ్డి తెలిపారు. నా బార్య ఇంటిలో నిద్రించగా నేను ఇంటికి తాళం వేసి ఇంటిపైన నిద్రించటం జరిగిందని అర్ధరాత్రి ఆమె ఫోన్ చేయటంతో భయంతో లేచి కిందికెళ్తున్న క్రమంలో అప్పటికే ఇంటిలో చోరీకి పాల్పడ్డ చోరుడు పరుగులు దీయటం నేను కూడా అతడిని వెంబడించగా ఫారెస్టు బంగ్లా వైపు ఉన్నటువంటి కంచెను దాటుకుని వెళ్ళిపోయాడని వాపోయారు. అయితే ఇంటికి తాళం పక్కనున్న చిలుకును ద్వంసం చేసి ఇంటిలోకి చొరబడిన చోరుడు నా బార్య నిద్రించిన గదికి గడియవేసి మరో గదిలో ఉన్నటువంటి బీరువాలోని నగదు, బంగారు ఆభరణాలను దొంగించినట్లు గర్తించటం జరిగిందన్నారు. అయితే చోరీలు జరిగిన తీరును పరిశీలిస్తే చోరుడు చోరీలకు పాల్పడిన గృహాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలుస్తుండగా భవిష్యత్తులో ఎక్కడెక్కడ చోరీలకు పాల్పడుతారో అంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదివరకూ పోలీసులు పట్టణంలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన సిసి కెమరాలు పని చేస్తున్నాయా.. లేవా.. అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. ఇకపోతే మండలంలోని గ్రామాలు సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమాచారాన్ని రాబట్టుకుంటూ వాటిని ఆదిలోనే అణచివేయాలన్న ఉద్దేశ్యంతో గతంలో పోలీస్ ఉన్నాతాధికారులు ఒక్కో గ్రామానికి ఒక్కో కానిస్టేబుల్‌ను నియమిస్తూ పట్టణంలో రాత్రి సమయాల్లో గస్తీ కోసం కానిసేబుళ్ళలను నియమించేవారు. మరి ఒక్కో గ్రామానికి ఒక్కో కానిస్టేబుల్ నియామక వ్యవస్థ ఉన్నదా.. లేది.. అన్నది అటుంచుతే ప్రస్తుతం జరిగిన చోరీలకు రాత్రి పోలీసుల గస్తీ.. నిఘా వైఫల్యమే కారణమా.. ఎందుకంటే రెండురోజుల వ్యవదిలోనే మూడు గృహాల్లో చోరీలకు పాల్పడిన చోరులు పోలీసుకు సవాల్ విసిరారన్నని పలువురు చర్చించుకుంటుండటం గమనార్హం. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో జరిగిన చోరీలపై ముమ్మరంగా విచారణ చేపట్టి చోరీలకు పాల్పడిన చోరులపై కఠినంగా వ్యవహరిస్తూ చోరీకి గురైన ఆభరణాలు, నగదును బాదితులకు ఇప్పించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గస్తీని ముమ్మరం చేస్తూ చోరీల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనావుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మోడీ వినాశకాలం మొదలైంది..

*మొదటిపేజీ తరువాయి....*

చేశారు, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ, ఉన్న ఉద్యోగాలనే ఊడగొట్టారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 4.5 శాతంగా ఉన్న నిరుద్యోగం, నేడు మోడీ పాలనలో 15 శాతానికి పెరిగిపోయిందన్నారు. 2014లో 6.5 కోట్లుగా ఉన్న నిరుద్యోగుల సంఖ్య నేడు 21 కోట్లకు చేరిందని గణాంకాలతో ఎండగట్టారు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా యువత జీవితాలతో ఆడుకుంటున్నారని, పైగా దేశవ్యాప్తంగా 94 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి పేదలకు చదువును దూరం చేశారని ధ్వజమెత్తారు. లీకుల ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ గత నెల రోజులుగా ఢిల్లీ నడిబొడ్డున శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీలతో విరుచుకుపడటం హేయమైన చర్య అని రఘువీరారెడ్డి తీవ్రంగా ఖండించారు.

సోనమ్ గారు 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కంటికి కనిపించడం లేదా? చలో పార్లమెంట్‌ఖి అని తరలివచ్చిన విద్యార్థులకు సమాధానం చెప్పలేక, లీకేజీలకు కారణమైన మంత్రులపై చర్యలు తీసుకోకుండా, అమాయక విద్యార్థులను రక్తం వచ్చేలా కొట్టించడం క్షమించరాని నేరం. ఈరోజు ఢిల్లీ వీధుల్లో విద్యార్థుల రక్తపు మరకలు ఏరులై కనిపిస్తున్నాయి. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో మల్లికార్జున ఖర్గేలు విద్యార్థుల భవిష్యత్తుపై, నీట్ లీకేజీలపై చర్చించాలని డిమాండ్ చేస్తుంటే స్పీకర్ ప్రభుత్వ అనుమతి కావాలనడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనన్నారు. ఎలక్షన్ కమిషన్, మంత్రులు, రాష్ట్రపతి వ్యవస్థల అధికారాలన్నీ ప్రధాని మోడీ తన గుప్పెట్లో పెట్టుకుని దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. నిరసన తెలపడానికి వెళ్లిన రాహుల్ గాంధీ పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు అహంకారపూరితంగా ఉందని, మహిళా నేత అని కూడా చూడకుండా ప్రియాంక గాంధీని పురుష పోలీసులు రోడ్డుపై ఈడ్చుకెళ్లడం ఈ దేశ దౌర్భాగ్య స్థితికి అద్దం పడుతోందన్నారు. నిన్నటి వరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరిన యువత, నేడు ఖిమోడీ హఠావో దేశ్ కో బచావోఖి అనే నినాదంతో రోడ్లపైకి వచ్చారన్నారు. ఎవరితో పెట్టుకోకూడదో ఆ విద్యార్థులు, నిరుద్యోగులతో మోడీ ప్రభుత్వం పెట్టుకుంది. మీ వినాశ కాలం సమీపించిందని అన్నారు. ఇక మిమ్మల్ని ప్రజలు ఎంతోకాలం భరించరు" అని హెచ్చరించారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని, మోడీ ప్రభుత్వం పతనం అయ్యేంతవరకు ఈ పోరాటం ఆగేది లేదని రఘువీరారెడ్డి స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేటీ శ్రీధర్. మాజీ సర్పంచ్ మంజునాథ్. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. ఐదు మండలాల కన్వీనర్లు. డాక్టర్ రవి శంకర్. ఆవుల నాగరాజు. పట్టణ అధ్యక్షుడు బాబు. కాంట్రాక్టర్ ఈశ్వరప్ప. మహిళా నాయకురాలు నాగమ్మ. భయపరెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు.

**అనంతపురం రూరల్, జులై 22 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం కందుకూరు, జంగాలపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వెంకటకుమార్ ఆధ్వర్యంలో బుధవారం పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూమండలంలోనిరైతులందరికి తెలియ జేయడం ఏమనగా ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు పంటల బీమా ప్రీమియం మీరు లోన్ పొందిన బ్యాంకు నందే పంటల రుణాలు రెన్యువల్ చేసే సందర్భంలోనే పంటల బీమా బ్యాంకు వారు ప్రతి పంటకు ప్రీమియం చెల్లించుకోవడంజరుగుతుంది. మీరు సాగుచేసిన పంటకు బ్యాంకులో పంట రుణం తీసుకొని రైతులు మీకు దగ్గర లోని మీసేవ, సి.యస్.సి సెంటర్ లో మీ పొలం పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ కార్డు, స్వీయ ధ్రువీకరణ పత్రం తీసుకొని వెళ్లి ప్రతి రైతు జులై 31వ తేదీలోపు పంటల భీమా ప్రీమియం చెల్లించవచ్చు అని తెలియజేసారు. వరి పంటకు మాత్రం ఆగష్టు 15వ తేది వరకు పొడిగించడము జరిగినది కావున మండలములోని రైతులందరూసద్వినియోగం చేసుకోవాల్సిందికోరడమైనది. అలాగే స్వల్ప కాలిక పంటలైన సజ్జ, కొర్ర, అలసంద పెసర ఉలువ మొదలు పంటలను సాగు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి రైతులకు తెలియచేయడం జరిగినది. ఇప్పుడు ఆగు చెయ్ స్వల్ప కాలిక పంటలు కూడా ఫెలెటైజేషన్ గుళికలుచేసిపీ.ఎం.డి.యస్ పద్ధతిలో విత్తనాలను విత్తుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాళ్ళ మురళీకృష్ణ రైతు సేవ కేంద్ర సిబ్బంది మల్లికార్జున మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహారించుకోవాలి

- లేకపోతే రైతులకు ఆత్మహత్యలే దిక్కు
- రైతు సంఘాల సమన్వయ కమిటీ హెచ్చరిక




నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘాల సమన్వయ కమిటీ నేతలు

**అనంతపురం, జులై 22 ప్రభాతవార్త బ్యూరో**

అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చేసుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే ఉపసంహారించుకోవాలని, లేకుంటే దేశ రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలే దిక్కుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని రైతు సంఘాల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు చిరుతల మల్లికార్జున్, చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు బుధవారం అనంతపురంలో అమెరికాతో ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగ ప్రయోజనాలను విస్మరిస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చే విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. అమెరికాతో కుదుర్చుకునే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి వస్తే ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగానికి మరింత నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడంతో పాటు దేశీయ రైతులు మార్కెట్‌లో పోటీ పడలేని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ ఉద్యమం సందర్భంగా అన్ని పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా, ఆ హామీని అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని విమర్శించారు.

అమెరికాతో ప్రతిపాదిత రైతు వ్యతిరేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని, అన్ని పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కల్పించాలని, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ ప్రయోజనాలకు విరుద్ధమైన విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు చెన్నప్ప యాదవ్, రాయుడు, రామిరెడ్డి, నారాయణస్వామి, కృష్ణ, బండారయ్య, బండి రామిరెడ్డి, వన్నారెడ్డి, వెంకట రాముడు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆలోచన విధానంలో మార్పు రావాలి

- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

**అనంతపురం, జూలై 22 ప్రభాతవార్త బ్యూరో**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

ప్రజలు ఆలోచించే తీరులో మార్పు రావాలని అప్పుడే మన దేశం అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక రాప్తాడు మండల కమిటీ ఆధ్వర్యంలో రాఘవేంద్ర ఫార్మసీ కళాశాలలోని అధ్యాపకులతో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించడం అలవర్చుకోవాలని, ప్రశ్నించే తత్వంతో పాటు, ప్రయోగాత్మకంగా నిరూపించబడినదానికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన ప్రపంచ కప్ ఫుట్ బాల్ పోటీలలో చాలా చిన్న చిన్న దేశాలు కేవలం లక్షల్లో మాత్రమే జనాభా ఉన్నటువంటి దేశాలు అందులో పాల్గొని తమ సత్తా చాటగా 140 కోట్లకు పైగా జనాభా ఉన్నటువంటి మన దేశం అందులో మన భాగస్వామ్యం లేకపోవడం చాలా దారుణమైన విషయమని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా జన విజ్ఞాన వేదికలో భాగస్వాములై ఒక బలమైన సైన్స్ సంస్థగా తీర్చిదిద్దేందుకు మీ వంతు సహకారం కావాలని ఈ సందర్భంగా ఆయన అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్, నగర అధ్యక్షులు కె.ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యాలప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బస్సు వేలల్లో మార్పులు

**నంబులపూలకుంట, జులై 22 ప్రభాతవార్త**

రాయచోటి నుంచి నంబుల పూలకుంటకు రాత్రి బస్సు వచ్చు సమయపట్టిక 10 నిమిషాలు ముందుకు మార్చబడింది. అనగా రాయచోటికి 9:30, గాలివీడు రాత్రి 10:10, ఎన్‌పికుంట 10:30 పై విధంగా సమయపట్టిక మార్చబడింది. తిరుగు ప్రయాణంలో నంబులపూలకుంట నుంచి రాయచోటి సమయపట్టినందు ఎటువంటి మార్పు లేదు. నంబులపూలకుంట ఉదయం 4:00 గంటలకు, గాలివీడు ఉదయం 4:25 గంటలకు, రాయచోటి ఉదయం 5:15 గంటలకు పై విధంగా సమయపట్టిక మార్చబడింది. దయచేసి నంబుల పూలకుంట మండల ప్రజలు గమనించవలసినదిగా మనవి.

# డిప్యూటీ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన విష్ణుమూర్తి

**అనంతపురం సిటీ, జులై 22 ప్రభాతవార్త**



డిప్యూటీ సీఈఓకు పుష్పగుచ్చం అందజేస్తున్న జడ్పి అధికారులు

జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా విష్ణుమూర్తి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో డిప్యూటీ సీఈఓగా పని చేసిన వెంకట సుబ్బయ్య బదిలీ కావడంతో కార్యాలయ ఏఓ మల్లికార్జునకు డిప్యూటీ సీఈఓగా ఎఫ్ఏసి బాధ్యతలు అప్పగించారు. పదోన్నతులలో భాగంగా మల్లికార్జునను అనంతపురం డిప్యూటీ సీఈఓగా నియమించారు. దీంతో తన కార్యాలయంలో బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ డిప్యూటీ సీఈఓగా కొనసాగిన మల్లికార్జున జడ్పి కార్యాలయ ఏఓలు విజయభాస్కర్‌రెడ్డి, లెక్కల శ్రీనివాసులు, లియాజ్‌లతోపాటు పలువురు సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

రాప్తాడు నియోజకవర్గంలో

# 89.10 ఓటర్ల వివరాల డిజిటలీకరణ పూర్తి

- ఆర్‌వో వెంకట నారాయణ



**రాప్తాడు, జులై 22 ప్రభాతవార్త**

ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (సమగ్ర సర్వే) కార్యక్రమంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలో ఓటర్ల వివరాల డిజిటలీకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని ఆర్‌వో వెంకట నారాయణ తెలియజేశారు. మొత్తం 2,52,865 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 2,25,313 మంది (89.10 ) వివరాలను డిజిటలీకరణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమన్వయంతో వేగంగా ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఓ.ఆనంద్ సూచనల ప్రకారం ఈ సర్వే ప్రక్రియను వేగవంతం చేశామని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సంయుక్తంగా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో ఈ ప్రక్రియను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. మొత్తం ఓటర్లు: 2,52,865, డిజిటలీకరణ పూర్తయినవి 2,25,313 (89.10) రావాల్సిన ఎన్యుమరేషన్ ఫారాలు 27,562 సవరణలు/తప్పులు ఉన్నవి 59,498 ఈ నెల 24 నాటికి పూర్తి ఇంకా రావాల్సిన 27,562 ఎన్యుమరేషన్ ఫారాలతో పాటు, ఓటర్ల వివరాల్లో తప్పులు ఉన్న 59,498 దరఖాస్తులను సరిచేసే ప్రక్రియను బి.ఎల్.ఓ (తీలీవీ)ల ద్వారా ఈ నెల 24వ తేదీ లోపు పూర్తి చేస్తామని ఆర్‌వో వెంకట నారాయణ వెల్లడించారు.

# గంజాయి కేసులో ముద్దాయి అరెస్టు

**రాప్తాడు, జులై 22 ప్రభాతవార్త**



ముద్దాయిని చూపుతున్న సిఐ తదితరులు

గంజాయి కేసులో పరారీలో ఉన్నటువంటి ముద్దాయి అయిన అరుణ్ జాకబ్ అరుణ్ రాస్తాను బుధవారం రాప్తాడు సమీపంలో హైవే దగ్గర బ్రిడ్జు దగ్గర అరెస్టుచేసినట్లు రాప్తాడు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. అతని వద్ద నుండి డ్రగ్స్ వాడడానికి ఉపయోగించే పరికరాలను సీజ్ చేయడమైనది. ప్రజలు డ్రగ్స్ వాడే వారి గురించి పోలీసులకు తెలియజేయాలని, యువత కూడా డ్రగ్స్ ఇతర మత్తు మంధులు మరియు ఇతర హానికరం అలవాట్లకు దూరంగా ఉండాలని సిఐ తెలియజేసినారు.

# దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**బుక్కరాయసముద్రం జూలై 22 ప్రభాతవార్త**



పోలీసులకు పిర్యాదుచేసిన అర్జిని చూపుతున్న నరసింహుడు

మండలంలోని కెకె అగ్రహారం గ్రామానికి చెందిన నరసింహులు పై కొద్దిరోజుల క్రితం అదేగ్రామానికి చెందిన లోకేష్, శివయ్య, బాను మహిళలకు సంబందించిన విషయం పై రాత్రి సమయంలో మేము మా ఇంటిలో నిద్రిస్తుండగా మా ఇంటి పైకి వచ్చి నానా దుర్భషలు ఆడి కర్రలతో, కత్తితో దాడికి ప్రయత్నించారు. మా దగ్గర దాడికి సంబందించిన విడియోకూడ ఉంది. మేము గట్టిగా అరవడంతో గ్రామంలోని ఇరుగు పొరుగువారు వచ్చి నచ్చ చెప్పడంతో వారు అక్కడ నుండి వెళ్లిపోయారు. ఇదే విషయం పై పోలీసు స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు దాడిచేసిన వ్యక్తులను పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి వారిని మందలించి స్టేషన్ బెయిల్ పై బయటకు వచ్చారు. వారి నుండి నాకు ప్రాణహాని ఉంది, నన్ను చంపుతామని బెదిరిస్తున్నారు. నాకు రక్షణ కల్పించి నిందితులను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని బాదితుడు నరసింహులు ఆరోపించారు. నాకు న్యాయం జరగని పక్షంలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదుచేస్తామని ఆరోపించారు.

# రేపు పాఠశాలల్లో మెగా పీటీఎం...!

*మొదటిపేజీ తరువాయి....*

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్పర్సన్ స్పీచ్, డోనార్ యాప్ రిజిస్ట్రేషన్ ఆఫ్ వన్ డోనర్ లాంచ్, చీఫ్ గెస్ట్ మెసేజ్, విద్యార్థులకు క్వశ్చన్ అండ్ ఆన్సర్స్ సెషన్, వందన సమర్పణం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12:45 గంటల నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం ప్రత్యేక బడి భోజనంలో అందరూ పాల్గొననున్నారు. దీంతో ఈ కార్యక్రమం ముగియనుంది.

**నిర్వహణకు రూ. 52 లక్షలు మంజూరు:**

మెగా పీటీఎం 4.0 నిర్వహణకు ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా జిల్లాలోని 1752 పాఠశాలలకు 52,11,450 రూపాయలను బుధవారం విడుదల చేసింది. అదే రోజు ఈ డబ్బును ఎంఈఓ లకు వెంటనే జిల్లా సమగ్రశిక్ష ద్వారా పంపించారు. 0 నుండి 30 వరకు విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ.900 రూపాయలు. 31 నుండి 100 వరకు విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ.2250 రూపాయలు. 101 నుండి 250 వరకు విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ.4500 రూపాయలు. 251 నుండి 1000 వరకు విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ.6750 రూపాయలు. 1000 కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ.9000 రూపాయలు చొప్పున నిధులు విడుదల అయ్యాయి.

**హాజరుకానున్న మంత్రి, ఎమ్మెల్యేలు :**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వజ్రకరూర్ జడ్పిహెచ్ఎస్ లో జరిగే మెగా పీటీఎం కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అలాగే ఎమ్మెల్సీ వై.శివరామ రెడ్డి కొనకొండ్ల జడ్పిహెచ్ఎస్ లో, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆత్మకూరు జడ్పిహెచ్ఎస్ లో, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్ ఎస్ఎన్ఎమ్ఎం హైస్కూల్లో, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు డి. హీరేహాల్ జడ్పిహెచ్ఎస్ లో, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శారద నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి బుక్కరాయసముద్రం జడ్పిహెచ్ఎస్ లో, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమెలినేని సురేంద్రబాబు కళ్యాణదుర్గంలోని బాలికల ఉన్నత పాఠశాలలో, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత రెడ్డి రాయల చెరువు జడ్పిహెచ్ఎస్ లో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కూడా పాల్గొంటున్నారు. అలాగే ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, డివిజన్, మండల అధికారులు కూడా పాల్గొంటున్నారు.

**శుక్రవారం ప్రత్యేక మెనూ :**

మెగా పీటీఎం 4.0 జరిగే పాఠశాలల్లో ప్రత్యేక మెనూ ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అన్ని పాఠశాలల హెచ్ఎం లకు ఆదేశాలు జారీచేసింది. మెనూ లో తెల్ల అన్నం, ఆకుకూర పప్పు, గుడ్డు కూర, మిశ్రమ కూరగాయల కూర, చిరుధాన్య-శనగ చిక్కి ఉంది.

**పండుగలా నిర్వహిస్తాం: ఇన్ ఛార్జ్ డీఈఓ శ్రీనివాసరావు**

ఈనెల 24వ తేదీ జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎం 4.0 ను పండుగలా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. నిర్వహణకు రూ.52,11,450 లను ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు హాజరవుతున్నారు. కావున విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు, టీచర్లు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాము.

# విజిలెన్స్ దాడుల్లో పట్టుబడ్డ ఏ సీఎం ధనుంజయ్ సింగ్

**గుంతకల్ రైల్వే జూలై 22: ప్రభాతవార్త**



దక్షిణ కోస్తా రైల్వే జోన్ గుంతకల్ రైల్వే డివిజన్‌లో పనిచేయుచున్న ఏస్నియ ధనుంజయ సింగ్ ను 12793 రాయలసీమ ఎక్స్ ప్రెస్‌లో విజిలెన్స్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. వివరాలకు వెళ్తే నియమ నిబంధనలు పాటించాల్సిన అధికారి తిరుపతి నుంచి గుంతకల్ కు ప్రయాణిస్తున్న ధనుంజయ్ సింగ్ మరియు తన భార్య ఇద్దరు కలిసి గుంటకల్ నుంచి బయలుదేరి తిరుగు ప్రయాణం తిరుపతి నుంచి గుంతకల్ ఏ1 లో 13,15లో ప్రయాణించవలసిన ఏస్నియ భార్య మోనాకుమారి ప్రయాణించ వలసిన సీటులో తన చెల్లెలైన ఊర్మిళ దేవి ప్రయాణిస్తున్నట్లు గమనించిన సౌత్ కోర్స్ కాస్ట్ విజిలెన్స్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు.

# పంటల బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

**రాప్తాడు, జులై 22 ప్రభాతవార్త**

ఖరీఫ్ 2026కు సంబంధించిన బీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియచేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. వేరుశనగ, పత్తి, చీని, టమోటా, దానిమ్మ, అరటి పంటలకు వాతావరణ బీమా వర్తింపజేశారన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమాను కంది, వరి, జొన్న, మొక్కజొన్న, ఎండుమిరప, ఆముదం పంటలకు వర్తింపజేస్తున్నారన్నారు. జులై 31 ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడానికి చివరి తేదీ అని తెలిపారు. వరి రైతులకు మాత్రం ఆగస్టు 15వ తేదీలోపు, మిగిలిన పంటలు సాగు చేసే వారు జులై 31లోగా ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ-పెంటా నమోదు ఆధారంగా రైతులకు బీమా కంపెనీలు పరిహారం చెల్లిస్తాయని తెలియచేసారు. కావున బీమా పథకాలను గడువులోగా దిలీది సెంటర్ మరియు మీసేవ కేంద్రాల నందు ప్రీమియం చెల్లించి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# భారత్ అమెరికాతో చేసుకునే వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్




నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

**పెద్దవడుగూరు, జూలై 22 ప్రభాతవార్త**

భారత్ అమెరికాతో చేసుకునే వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు గ్రామంలో బుధవారం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు సంఘం సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా రైతులు నష్టపోయే విధంగా ఉన్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని చేసుకోకూడదన్నారు. ఇప్పటికే రైతులు నల్ల వ్యవసాయ చట్టాల వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా రైతులను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వం వేసిన స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమన్నారు. రైతులు దేశవ్యాప్తంగా అత్యంత దారుణ పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వల్ల పంటలు వేయలేక వేసిన పంటలు ఎండిపోతూ గ్రామాల్లో తాగునీరు సాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు వలసలు పోవడానికి సమాయత్తమవుతున్నారన్నారు. కావునా కేంద్ర ప్రభుత్వం తక్షణమే రైతులు తీసుకున్న రుణాలు అన్నిటిని మాఫీ చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు 10 వేల పెన్షన్ ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ 50 వేల రూపాయలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు ఆదినారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోల రంగస్వామి, చార్ గుండు వెంకటరాముడు, బద్దెల రామాంజనేయులు, అల్లాబకాస్, రంగస్వామి, బద్దెల రాజు, పరమేశ్వరనాయుడు, సుంకయ్య, చింతాజన, తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా 21805 మంది విద్యార్థులకు తల్లికి వందనం

- ప్రతి విద్యార్థి తల్లుల అకౌంట్ లో నిధులు జమ
- మండల అభివృద్ధి అధికారి దివాకర్.

**అనంతపురం రూరల్, జూలై 22 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలో భాగంగా తల్లికి వందనం ద్వారా విద్యార్థులకు కుటుంబంలో ఎంతమంది ఉంటే అంత మంది విద్యార్థులకు తల్లికి వందనం కింద ప్రతి సంవత్సరము రూ.15వేలు చొప్పున అందిస్తామన్న హామీ మేరకు రెండొవ సంవత్సరము తల్లి కి వందనం నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడత లో రూరల్ మండల వ్యాప్తంగా తల్లికి వందనం అర్హులు 21805 విద్యార్థులగాను 32 కోట్ల 70 లక్షల 75 వేల రూపాయలు మంజూరు కావడం తో ప్రతి విద్యార్థి తల్లుల అకౌంట్ లో రూ.13 వేలు జమ చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి దివాకర్ తెలియజేశారు.

# దస్తావేజులేఖరుల నిరవధిక సమ్మెకు సిపిఐ సంఘీభావం



సంఘీభావం తెలుపుతున్న సిపిఐ నాయకులు

**తాడిపత్రిఅర్బన్, జూలై 22 ప్రభాతవార్త**

రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ ప్రైవేటీకరణను ప్రభుత్వం ఉపసంహారించుకోవాలని దస్తావేజులేఖరులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సిపిఐ నాయకులు సంఘీభావం తెలిపారు. రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ ప్రైవేటీకరణ ఉపసంహారించుకోవాలని, జీవో నెంబర్ 396 రద్దు చేయాలని, ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలని, దస్తావేజు లేఖరుల హక్కులకు రక్షణ లైసెన్స్‌లు పునరుద్ధరించాలని డిటిపి ఆపరేటర్ల జీవనోపాధి కాపాడాలని దస్తావేజులేఖరులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెలో తాడిపత్రి సిపిఐ నాయకులు రంగయ్య, పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, సూరి, రత్నమయ్య పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.

**CHANGE OF NAME**

I, **EJARLA MURAHARI** S/o EJARLA VENKATA RAMAIAH, working as a Self-Employee, R/of # 1/666B, 2nd Road, Near G.R. Function Hall, Anantapuramu Dist., Andhra Pradesh - 515001, I changed my Name from **EJARLA MURAHARI** (Old Name) to **EEJARLA MURAHARI**. Henceforth, I will be known as **EEJARLA MURAHARI** (New Name).

04ATP13.qxd:04ATP13.qxd 23/07/26 10:40 PM Page 1



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

## ఎమ్మెల్యే దగ్గుబాటి



పార్టీ శ్రేణులతో సమావేశమైన ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

**అనంతపురం క్రైమ్ జులై 22 ప్రభాతవార్త**

త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందవడమే లక్ష్యంగా పనిచేయాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పార్టీ శ్రేణులకు సూచించారు. 3వ బుధవారం సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ డైరెక్టర్లు, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు క్లస్టర్, యూనిట్, ఇన్ ఛార్జిలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యల గురించి చర్చించారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి వాటి మీద ఎమ్మెల్యే ఆరా తీశారు. మీ ప్రాంతాల్లో ఉన్న సమస్యల పై తీర్మానాలు చేసి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సర్ కు ఒక్కరోజు మాత్రమే గడువు ఉందని ఇంకా ఎన్యూమరేషన్ ఫారంలు ఇవ్వని వారి దగ్గరకు వెళ్లి వాటిని బిఎల్ఓలకు అందజేసేలా చూడాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో 100 పూర్తయ్యేందుకు సహకరించాలన్నారు. రెండేళ్లలో మనం చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. ఈనెల 27వ తేదీ నుంచి జరగబోయే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈనెల 24న జరిగిన ఉన్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో భాగస్వామ్యమై.. తల్లికి వందనం, ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మార్పుల గురించి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. మీరు ప్రతినిత్యం ప్రజల్లోనే ఉండాలని.. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నగరంలోని అన్ని డివిజన్లు, 4పంచాయతీల్లో టిడిపి జెండా ఎగరాలన్నారు. కష్టపడే ప్రతి నాయకుడిని పార్టీ గుర్తిస్తుందని, ఎవరు ఏ విధంగా పనిచేస్తున్నారన్నది అధిష్టానం ఎప్పటికప్పుడు గమనిస్తోందన్నారు. మీకు ఎలాంటి కష్టం వచ్చినా న్యాయం చేసే బాధ్యత నాదే ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# పిల్లల భవిష్యత్తుకు భరోసా తల్లికి వందనం

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ , తల్లికి వందనం లబ్దిదారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జులై 22 ప్రభాతవార్త**

ఇంట్లో ఏ ఒక్క బిడ్డకోకాదు ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది చదువుకు ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఆత్మారామస్వామి దేవాలయం వద్ద తల్లికి వందనం పథకం లబ్దిదారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల తల్లులతో ముఖాముఖి మాట్లాడుతూ.. తల్లికి వందనం పథకం ద్వారా చదువుతున్న ప్రతి విద్యార్థికి లబ్ది చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తోందని ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా సౌకర్యాలు అందజేస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలను గమనిస్తూ విద్య విలువను తెలియజేసి వారికి క్రమశిక్షణ పెంపొందించడం, వారి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్, తహశీల్దారు శేషారెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, ఎంఈఓ నరసింహారాజు, హౌసింగ్ ఏఈ శశికళ, ఉపాధిహామీ ఏపీఓ భాగ్యలక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, మాజీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాసుల్ చంద్రమోహన్, ఉల్లికంటి పల్లి చలమయ్య, సి.వెంకటేష్, బిసి నాగేంద్ర, పెద్దిరెడ్డి, విశ్వనాథరెడ్డి, బండి పరుశురామ్, చెన్నయ్య, కాయల రమణయాదవ్, సుధీర్ రెడ్డి, చిన్న జలాలపురం సుధాకర్, చెండ్రాయుడు, నాగలింగం, అట్టె రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులకు జీతాలేవ్...!

- జూన్ నెల జీతం రాక ఉద్యోగుల అవస్థలు
- జీతాలకు బడ్జెట్ రాలేదని చెబుతున్న అధికారులు
- ఇది సమగ్రశిక్షలోని ఉద్యోగుల పరిస్థితి




**అనంతపురం న్యూటౌన్, జులై 22 ప్రభాతవార్త**

అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులకు జూన్ నెల జీతాలు చెల్లించారు. కానీ సమగ్రశిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులకు జూన్ నెల జీతాలు చెల్లించలేదు. దీంతో ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనంతపురం జిల్లా సమగ్రశిక్ష లోని కేజీబీవీ, ప్లానింగ్, ఏఎంఓ, సీఎంఓ, ఐఈడి, అలెస్కో, ఇంజనీరింగ్, డిపిఓ తో పాటు అన్ని విభాగాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో దాదాపు 1500 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఉద్యోగులకు ప్రతినెల రూ.15 వేలు నుండి రూ.35 వేలు వరకు జీతాలను చెల్లిస్తున్నారు. అయితే గతంలో పీఎఫ్ఎంఎస్ నుండి జీతాలు చెల్లించేవారు. జూన్ నెల నుండి సిఎఫ్ఎంఎస్ నుండి జీతాలు చెల్లించడానికి ఉద్యోగుల అకౌంట్లు అన్ని మార్చడం జరిగింది. ఈ ప్రక్రియ ముగిసింది. అయితే జూన్ నెలకు సంబంధించిన జీతాలు ఇప్పటివరకు చెల్లించలేదు. మరో వారం రోజుల్లో జూలై నెల కూడా పూర్తి అవుతుంది. అప్పటికి రెండు నెలల జీతాలు చెల్లించాల్సి వస్తుంది. అయితే ఇప్పటికి జీతాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు కుటుంబ పోషణ కోసం పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా కూడా.... బడ్జెట్ రాలేదని చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల ఉద్యోగులకు జీతాలు చెల్లించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే. కానీ ఇప్పటికి జూన్ నెల జీతం చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ కోసము అప్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉద్యోగులు వాపోతున్నారు. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ ఉంది. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జూన్ నెల జీతాన్ని వెంటనే చెల్లించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

# అమడగూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

## - కసంద్రం గ్రామ సచివాలయం, తహాశీల్దార్ కార్యాలయం, ఆదర్శ పాఠశాల తనిఖీ






సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ,ఆదర్శ పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్

**అమడగూరు, జూలై 22 ప్రభాతవార్త**

అమడగూరు మండలంలో బుధవారం శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా మండలంలోని కసంద్రం పంచాయతీ సచివాలయంతోపాటు అమడగూరు తహశీల్దార్ కార్యాలయం, ఆదర్శ పాఠశాలను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమడగూరు తహశీల్దార్ కార్యాలయంలో వివిధ పెండింగ్ కేసుల్లో ఉన్న భూముల వివరాలను ఆరా తీసి త్వరగా భూ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ మారుతిప్రకాష్‌కు సూచించారు. అనంతరం ఆదర్శ పాఠశాల కళాశాలలోని హాస్టల్ విద్యార్థుల భోజన వసతి సౌకర్యం గురించి ఆరా తీసి విద్యార్థులకు సరైన సమయంలో భోజన సౌకర్యం అందించాలని మెనూ ప్రకారం ప్రతి ఒక్కటి విద్యార్థులకు అందజేయాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి :** అమడగూరు మండలంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ఏపియుడబ్ల్యుజె మండల అధ్యక్షులు రమణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్‌ను మండల జర్నలిస్టులు కలిసి విన్నవించారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ మండలంలో అక్రిడేషన్ వున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని తహశీల్దార్ మారుతిప్రకాష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు ధర్మారెడ్డి, నరసింహులు, సోమశేఖర్, రవికుమార్, శివరాం, దొడ్డప్ప, ఉత్తప్ప, గంగులప్ప, రాజశేఖర్, శ్రీనివాసులు, సూరి, రామకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎంపీ అంబికా లక్ష్మినారాయణ



ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, జులై 22 ప్రభాతవార్త బ్యూరో**

న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యేందుకు, అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానిని ఆహ్వానించేందుకు బుధవారం ఢిల్లీకి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి న్యూఢిల్లీ విమానాశ్రయంలో ఎంపి అంబికా లక్ష్మినారాయణ ఘన స్వాగతం పలికారు.

# ఎస్ఐఆర్ ను అత్యంత పారదర్శకంగా చేపడుతున్నాం

- ఎలక్షన్ కమిషన్ పొడిగించిన గడువు ఈనెల 24వ తేదీతో ముగియనుంది..
- ప్రెస్ మీట్ లో డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి మరియు డిఆర్ఓ ఏ.మలో

**అనంతపురం, కలెక్టరేట్ జూలై 22 ప్రభాతవార్త**



పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడిన డిఆర్ఓ డిప్యూటీ ఎలక్షన్ అధికారి మలోల

జిల్లాలో ఎస్ఐఆర్‌ను అత్యంత పారదర్శకంగా చేపడుతున్నామని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి మరియు డిఆర్ఓ ఏ.మలోల స్పష్టం చేశారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారులు ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ పై డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి మరియు డిఆర్ఓ ఏ.మలోల ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి మరియు డిఆర్ఓ మాట్లాడుతూ ఎస్ఐఆర్ గత నెల 15వతేదీ నుంచి బిఎల్ఓల ఇంటింటి సందర్శన జరుగుతోందని, ముందు ఈనెల 14 వరకు సమయం ఉండగా, ఈనెల 24 వరకు పొడిగించడం జరిగిందనీ అనమలిస్ వెరిఫికేషన్, మ్యాపింగ్ ప్రక్రియ జరుగుతోందని, అనంతపురం జిల్లాలో 20,38,523 ఓటర్లు ఉన్నారని, ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలు రావడం జరిగిందని, హౌస్‌టుహౌస్ విజిట్‌లో ప్రతి ఒక్క ఓటరుకు ఈఎఫ్ అందజేసి, వారిదగ్గర నుంచి తిరిగి పొంది డిజిటలైజ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జరుగుతున్నటువంటి ప్రక్రియ 24/7/2026తో ముగుస్తుంద న్నారు. దాని తర్వాత ఎవరైతే డిజిటలైజ్డ్ ఫామ్ వెనక్కి వచ్చిందో వాళ్ల పేర్లతో కూడిన డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ అనేది ఈనెల 31వ తేదీన పబ్లిష్ చేయడం జరుగుతుందన్నారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లిష్ చేసిన తర్వాత ఒక నెల (30.08.2026) వరకు వీటిపైన ఎవరైనా వాళ్ల క్లైమ్స్ మరియు అభ్యంతరాలు ఇవ్వవచ్చన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్ పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం సబ్‌జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జడ్జీ




మాట్లాడుతున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ రాజశేఖర్

**కళ్యాణదుర్గం టౌన్ ,జూలై 22, ప్రభాతవార్త**

హైకోర్టు ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ బుధవారం కళ్యాణదుర్గం సబ్‌జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. 21 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన ఖైదీలు ఎవరైనా ఉన్నట్లయితే సంబంధిత వివరాలను కళ్యాణదుర్గం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.అలాగే ఖైదీలను ఉద్దేశించి మీకు న్యాయవాది ఉన్నారా? న్యాయవాది లేకపోతే అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అందిస్తాం అని తెలిపారు. జైలులో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా, వైద్యులు క్రమం తప్పకుండా వస్తున్నారా, ఆహారం నాణ్యత ఎలా ఉందనే విషయాలను ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ తనిఖీలో రిటైనర్ న్యాయవాదులు వై.వి. పట్టాభి హనుమంతరాయుడు, సుదర్శన్, దాదా ఖలందర్, రమేష్, మంజునాథ్, అనంతపురం కోర్టు సిబ్బంది ప్రభాకర్, ఫిరోజ్ ఖాన్, కళ్యాణదుర్గం కోర్టు సిబ్బంది నెల తదితరులు పాల్గొన్నారు.

# రవాణాదారులకు శుభవార్త

## ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్" యాప్‌లో నమోదు చేసుకోండి

### రవాణా శాఖ ఉప కమిషనర్ వీర్రాజు

**అనంతపురం న్యూటౌన్, జూలై 22 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు , యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫాం సంయుక్త ఆధ్వర్యంలో రూపొందిస్తున్న "ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్" మొబైల్ యాప్ ద్వారా రాష్ట్రంలోని లారీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు, ఫ్లీట్ ఓనర్లు మరియు ఇతర రవాణా సంస్థలను ఒకే డిజిటల్ లాజిస్టిక్స్ వేదికపైకి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుందని, ఈ వేదిక జాతీయ లాజిస్టిక్స్ వ్యవస్థతో అనుసంధానమై రవాణా రంగంలో పారదర్శకత, వేగం మరియు సౌలభ్యాన్ని పెంపొందించేందుకు రూపొందించబడిందని రవాణా శాఖ ఉప కమిషనర్ వీర్రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాప్‌లో నమోదు చేసుకోవడం ద్వారా రవాణాదారులు తమ వివరాలను ప్రభుత్వ ఆధారిత డిజిటల్ లాజిస్టిక్స్ వ్యవస్థలో నమోదు చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో డిజిటల్ సేవలు, వేగవంతమైన ధృవీకరణ, తక్కువ పేపర్‌వర్క్, సులభమైన సమాచార మార్పిడి మరియు విస్తృత వ్యాపార అవకాశాలను పొందేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్న యు ఎల్ ఐ పి మరియు జాతీయ లాజిస్టిక్స్ విధానం లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టబడుతోందన్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లాలోని అందరు లారీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ సంస్థలు, ఫ్లీట్ ఓనర్లు మరియు అన్ని రవాణాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ యాప్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, జులై 22 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 34వ వార్డు రామస్వామి దేవాలయం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సమస్యలపై దరఖాస్తుల రూపంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పరిష్కారమయ్యే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి దీర్ఘకాలిక సమస్యలకు ప్రాధాన్యత తీసుకుని వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి త్వరిగతని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల వద్దకే పానల తీసుకెళ్లడం, ప్రతి కుటుంబ సమస్యను విని ప్రతి సమస్యకు పరిష్కారం చూపడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత, ప్రజల విశ్వాసాన్ని నిలబటెట్టుకునే విధంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నా వంతు కృషి చేస్తానన్నారు. ప్రధానంగా పెన్షన్ 18, హౌసింగ్ 30, విద్యుత్ సమస్యలు 5, రెవెన్యూ 2, మున్సిపాలిటీ 6, రేషం 2 ఇతర దరఖాస్తులు 3 మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయని పూర్తి స్థాయిలో విచారించి వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ కమిషనర్ పి.అజయ్‌కుమార్, తహశీల్దారు రెడ్డి శేఖర్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

# తల్లికి వందనం చారిత్రాత్మకం-ఎమ్మెల్యే దగ్గుపాటి




మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

**అనంతపురం క్రైమ్ జూలై 22 ప్రభాతవార్త**

తల్లికి వందనం చారిత్రత్మాకమని బడికి వెళ్లే పిల్లలకు ఒకేసారి రూ.10,120కోట్లు అందించడం గొప్ప విషయమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తల్లికివందనం పథకం కింద నిధులు విడుదల చేసిననేపథ్యంలో ఎమ్మెల్యేదగ్గుపాటి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు.కేవలం సిబిఎన్‌అనే ఒకబ్రాండ్‌తో ప్రఖ్యాత గూగుల్‌వంటి సంస్థలు రాష్ట్రంలోపెట్టుబడులు పెట్టేందు కు ముందుకు వచ్చాయన్నారు. అనంతపురం జిల్లాలో ఐదవజనరేషన్‌కు చెందిన ఫైటర్‌జట్లు తయారవుతాయంటే అది మన ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు. పోటీ పడుతున్నారన్నారు. పాఠశాలల్లో రాజకీయాల కు తావు లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి గొప్ప వ్యక్తుల ఫోటోలతో విద్యా కానుక కిట్లను అందజేస్తు న్నారన్నారు. గత ఏడాది 64 లక్షల మందికి తల్లికి వందనం పథకం అమలు చేశారన్నారు. ఈ ఏడాది 67 లక్షల మందికి 10వేల 120 కోట్ల రూపాయల మేర తల్లికి వందనం కింద విడుదల చేశారన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున విద్య కోసం ఖర్చు పెడుతున్న రాష్ట్రం ఒక ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని దగ్గుపాటి అన్నారు. గతంలో ఇంట్లో ఒక్కరికి మాత్రమే ఈ సహాయమందేదని.. మిగిలిన పిల్లలు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉండేదన్నారు. కానీ అలాంటి అవకాశం లేకుండా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారని ఇది మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

# ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ సంస్థ సిటిఆర్‌ఎల్‌ఎస్‌లో పీవీకేకే ఐటీ విద్యార్థుల సత్తా-15 మంది ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న పివికెకె ప్రతినిధులు

**అనంతపురం, జూలై 22 ప్రభాతవార్త బ్యూరో**

ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ సంస్థలలో ఒకటైన సిటిఆర్‌ఎల్‌ఎస్ డేటా సెంటర్స్ ఎల్‌టిడి నిర్వహించిన క్యాంపస్ నియామక ప్రక్రియలో పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పివికెకె విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బుధవారం పీవీకేకేఐటీ ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 15 మంది విద్యార్థులు అసోసియేట్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.6 లక్షల వేతన ప్యాకేజీ లభించింది. సిటిఆర్‌ఎల్‌ఎస్ డేటా సెంటర్ నిర్వహించిన క్యాంపస్ నియామకాలలో 15 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి అత్యధిక ఎంపికలు సాధించిన కళాశాలగా పివికెకె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న నాణ్యమైన విద్య, నిరంతర శిక్షణ ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, ప్లేస్‌మెంట్స్ డీన్ డా. భాను కిరణ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ఆఫీసర్ వహీదా, ఏవో డా.మనోహార్ రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# తుంగభద్ర సమాంతర కాలువ నిర్మాణం చేపట్టాలి

- జూలై 27న కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న తుంగభద్ర హై పవర్ కమిటీ సమావేశంలో చర్చించాలి! - వైసీపి రాయలసీమ అధికార ప్రతినిధి కే.వి.రమణ

**అనంతపురం, జులై 22 ప్రభాతవార్త బ్యూరో**

తుంగభద్ర సమాంతర వరద కాలవ విషయం ఈనెల 27వ తేదీన ఢిల్లీలో కేంద్ర జలవనుల శాఖ ఆధ్వర్యంలో జరిగే తుంగభద్ర హై లెవెల్ కమిటీ సమావేశంలో చర్చించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమ రీజియన్ అధికార ప్రతినిధి కె.వి రమణ విజ్ఞప్తి చేశారు. సమాంతర వరద కాలవను రాయలసీమలోని అన్ని నదులు, ప్రాజెక్టులకు అనుసంధానం చేస్తే రాయలసీమ సస్యశ్యామలమవుతుందని, అందులో భాగంగా ఈ ప్రతిపాదనకు కూటమి ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర ప్రాజెక్టుకు నీళ్ల రాకుండా తుంగభద్ర నది పై భాగంలో అనధికారికంగా అప్పర్ బద్ర, నవళి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిందన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా గత కర్ణాటక రాష్ట్ర ఎన్నికలలో లబ్ది పొందడానికి క్రింది రాష్ట్రాలను లెక్కచేయకుండా 1952 నది యాజమాన్య హక్కులను (రైపేరియన్ రైట్స్) కాలరాశి, అప్పర్ భద్ర ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి 50 వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. తద్వారా తుంగభద్ర డ్యామ్ పూడిక వల్ల డ్యామ్ కింది భాగంలో ఉన్న రాయలసీమకు హక్కుగా రావలసిన నీరు కూడా రాక పోవడం వల్ల రాయలసీమ తీవ్రంగా నష్టపోతున్నది ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం కలిగి, ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై నిత్యం కరువుల బారిన బడి ఎడారిగా మారిపోతున్న రాయలసీమను కాపాడుకోవడానికి తుంగభద్ర సమాంతర కాలువ(వరద కాలువ) నిర్మాణం అత్యంత కీలకం అని చెప్పారు.తుంగభద్ర డ్యామ్ కు కొత్త గేట్లు బిగించిన సందర్భంగా మూడు రాష్ట్రాల(కర్ణాటక,తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్) ముఖ్యమంత్రులు భవిష్యత్తులో తుంగభద్ర జలాలపై నిర్ణయాలు తీసుకోవడానికి హై పవర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మొదటిసారిగా ఈనెల 27వ తేదీన ఢిల్లీలో కేంద్ర జలవనరులశాఖ ఆధ్వర్యంలో సమావేశం కాబోతున్నది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని సమాంతర కాలువ నిర్మాణం కోసం కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. వరదలు వచ్చి తుంగభద్ర గేట్లు కొట్టుకు పోయినా, వరద పొంగి మంత్రాలయం మునిగి పోయినా, హెచ్‌ఎల్ సి, ఎల్‌ఎల్‌సి ద్వారా రాయలసీమకు నికరంగా రావలసిన వాటా నీళ్లు మాత్రం రావడం లేదు అన్నారు..ఇలాంటి పరిస్థితుల్లో రాయలసీమ పశ్చిమ ప్రాంతానికి తుంగభద్ర సమాంతర కాలువ గేమ్ చేంజర్ అవుతుంది.ఈ కాలువద్వారా నీళ్ల గ్రావిటీ పై తీసుకురావచ్చు.ఈ కాలువ మొదట కొంత భాగం కర్ణాటకలో అత్యంత వెనుకబడిన ప్రాంతంలో ప్రవహిస్తున్న కారణంగా ఆ ప్రాంతానికి కూడా మేలు జరుగుతుంది అన్నారు. బాగా వర్షాలు పడినప్పుడు వచ్చే వరద నీరు తుంగభద్ర డ్యామ్ పూడిక వల్ల వచ్చింది వచ్చినట్లుగా సుమారు 33 టిఎంసీలు కిందకు వెళ్లిపోతాయి,ఆ వరద నీటిని ఒడిసి పట్టడానికి సమాంతర కాలువ (వరద కాలువ) నిర్మాణం ఎంతో దోహదం చేస్తుంది.ఒకవేళ ముందస్తు లేక చివరి వర్షాలు పడి వరద వచ్చినా రాయలసీమ వాటా నీళ్లను తెచ్చుకోవచ్చు. ప్రస్తుతం హెచ్‌ఎల్ సి, ఎల్‌ఎల్‌సి నీళ్ల కొంత భాగం కర్ణాటక ప్రాంతంలో రావలసి ఉన్న కారణంగా జలచౌర్యం జరుగుతున్నది, కాబట్టి ఇప్పుడు ఉన్న టెక్నాలజీ ప్రకారం భూగర్భంలోనే పెద్ద పెద్ద పైపుల ద్వారా గ్రావిటీతో నేరుగా రైతులకు అందించవచ్చు, దీనికి కావల్సిన నిర్దిష్టమైన నివేదిక ఇప్పటికే కీర్తిశేషులు రిటైర్డ్ ఇంజనీర్ సుబ్బరాయుడు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచిన సందర్భంగా ఆల్మట్టిబుక్క పట్నం వరద కాలువ, గుండ్రేవుల,వేదవతి, సిద్దేశ్వరంఅలుగు ప్రాజెక్టుల నిర్మాణం కోసం కూడా కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించ గలిగితే రాయలసీమకు మరింత న్యాయం జరుగుతుంది అని ఆయన అన్నారు.